నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 15, అక్టోబర్ 2023 పేజీలు - 8

# మూడవ సారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది



## చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, మేజర్‌న్యూస్ : రానున్న ఎన్నికల్లో మూడవ సారి బీఆర్ఎస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం నకిరేకల్ పట్టణంలోని సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నకిరేకల్ పట్టణ బీఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల బూత్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపుకు పార్టీ శ్రేణులంతా సమిష్టిగా పనిచే యాలన్నారు. బూత్ కమిటి సభ్యులు ప్రతి ఇంటికి వెళ్ళి సీఎం కెసీఆర్ చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు నియోజక వర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు.

మిగతా 2లో

# ఊరూరా ఎంగిలి పూల పండుగ

### గ్రామీణ నేపథ్యంలో ప్రతిబింబించే జానపద పాటల జాతర
### ప్రకృతి, ఆడపిల్లల, చెరువుల ఔనత్యాన్ని చాటి చెప్పేల పూల పండుగ
### జిల్లా వ్యాప్తంగా ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు





నల్లగొండ జిల్లా బ్యూరో

9 రోజుల పాటు నిర్వహించే బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా శనివారం ఊరూరా పట్టణ ప్రాంతాలలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు జీవ నాడులుగా ఉన్న బతుకమ్మ సంబరాలు పెద్ద ఎత్తున జరుపుకున్నారు. తొలి రోజు ఎంగిలిపూలతో మొదలైన ఉత్సవాలు దేవి నవరాత్రుల రోజున నిర్వహించే సద్దుల బతుకమ్మ ఉత్సవాల వరకు ప్రతి రోజు సంబరాలు అంబురాన్ని అంటుకునేలా మహిళలు పూల పండుగ చేసుకోనున్నారు. ఈ వేడుకల్లో భాగంగా శనివారం నాడు మహిళలు అందంగా పేర్చిన బతుకమ్మతో ముఖ్య కూడళ్లలో బతుకమ్మలతో సంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచారు. తెలంగాణలో బతుకమ్మ ఉత్సవాల ప్రత్యేకత పూలను వరుసగా పేర్చి ప్రకృతినే దేవతగా పూజించే పండుగ బతుకమ్మ. ప్రపంచంలో ఎక్కడ లేని రీతిలో తెలంగాణలోనే రంగు రంగుల పూలతో బతుకమ్మ ఉత్సవాలు మహిళలు 9 రోజుల పాటు నిర్వహించనున్నారు. ప్రధాన వీధులు, దేవాలయల్లో బతుకమ్మలు పేర్చి ఆడి పాడారు. నల్లగొండ జిల్లాలో అన్ని ప్రాంతాల్లో ఒక జాతరలా సాగే ఈ పండుగ పలువుర్ని కను విందు చేస్తుంది. యువతులు, మహిళలు నూతన వస్త్రాలు ధరించిపూలతో బతుకమ్మలను పేర్చి గ్రామ గ్రామాన పెద్ద జాతరలా బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించుకుంటారు.

### ఉద్యమకారుల ఆత్మీయసమ్మేళనంలో....
# ఫ్లెక్సిలో ఫోటో లేదని గొడవ చేసిన సీనియర్ నేత సింగం రాంమోహన్
### వెంటనే తొలగించిన ఫ్లెక్సి

నల్లగొండ జిల్లా బ్యూరో






నల్లగొండ నియోజకవర్గ పరిధి లో శనివారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనంలో ఉద్యమ కారుడైన సింగం రాంమోహన్ తన పేరు లేదంటూ గొడవ చేయడంతో ఫ్లెక్సిని తొలగించారు. కార్యక్రమంలో సింగం రాంమోహన్ మాట్లాడుతూ 14 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీకి పని చేశానని ఉద్యమ కాలంలో తన ఎస్‌బీఆర్ పంక్షన్ హాలులో సభలు, సమావేశాలు నిర్వహించేవారమని అలాంటిది పార్టీలో సక్రమంగా ఉద్యమ కాలంలో పని చేయని వారి ఫ్లెక్సిలు పెట్టడం ఏంటని ఆయన నియోజక వర్గ ఎన్నికల ఇన్‌చార్జిని ప్రశ్నించారు. ఆత్మీయ సమ్మేళనానికి నల్లగొండ నియోజక వర్గ ఎన్నికల ఇన్‌చార్జి, జెడ్పీ ఛైర్మన్ బండా నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పలువురు పాల్గొని తమ అభిప్రాయలు తెలియజేశారు. బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించిన నల్లగొండ అభ్యర్థి కంచర్లభూపాల్‌రెడ్డికి అందరు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ చిన్న చిన్న విభేదాలు ఉంటే సర్దుబాటు చేసుకుని బీఆర్ఎస్ పార్టీ కోసం అందరు కలిసి పని చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఇన్ని రోజులుగా ఎడమొహం పెడమొహంగా ఉన్న చాడ కిషన్‌రెడ్డి ఈ ఆత్మీయ సమ్మేళనంలో కలిసి పోయారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ సీనియర్ నేతలు నిరంజన్ వలి, చీర పంకజ్‌యాదవ్, జి.వెంకటేశ్వర్లు, గోలి అమరేందర్‌రెడ్డి, బక్క పిచ్చయ్య, మైనం శ్రీనివాస్, సింగం రాంమోహన్, మాలే శరణ్యారెడ్డి, సింగం లక్ష్మి, దొంతం ఇంద్రసేనారెడ్డితో పాటు పలువురు ఉద్యమకారులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





నల్లగొండ జిల్లా బ్యూరో



జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈవీఎం గోడౌన్‌ను శనివారం కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ తనిఖీ చేసారు. కలెక్టరేట్‌లో గల ఈవీఎం గోడౌన్ సీలును ఆయన పరిశీలించి రాజకీయ ప్రతినిదులు, అధికారల సమక్షంలో సీలు తీసి లోపలకు వెళ్లి ఈవీఎం, వీవీ ప్యాట్లున్న గది లోపల పరిశీలించారు. తిరిగి సీలు వేయించారు. కలెక్టర్ మాట్లాడుతు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని గోడౌన్ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచాలని అనుమతి లేనిదే ఎవరిని లోపలకు అనుమతించరాదన్నారు. కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీవో రవి, వివిద రాజకీయ పార్టీల ప్రతినిధులు పిచ్చయ్య, పి. లింగస్వామి, నర్సిరెడ్డి, యాదగిరి, కసిరెడ్డిశేఖర్‌రెడ్డి, షేక్‌మెయిన్, అశోక్, ఎన్నికల సిబ్బంది కృష్ణమూర్తి, విజయ్ పాల్గొన్నారు.

**కౌంటింగ్ సెంటర్ సందర్శన....**

అనిసెట్టి దుప్పలపల్లిలోని గోడౌన్‌ను కలెక్టర్ కర్ణన్ పరిశీలించారు. ఆరు నియోజక వర్గాలకు సంబంధించి కౌంటింగ్‌కు కౌంటింగ్ రూమ్‌లు, స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటుకు సంబంధించి అధికారులకు కలెక్టర్ సూచనలు చేసారు. వివిద రాజకీయ పార్టీల ప్రతినిధులు పిచ్చయ్య, పి. లింగస్వామి, నర్సిరెడ్డి, యాదగిరి, కసిరెడ్డిశేఖర్‌రెడ్డి, షేక్‌మెయిన్, అశోక్, ఎన్నికల సిబ్బంది కృష్ణమూర్తి, విజయ్ పాల్గొన్నారు.

# పిల్లి రామరాజు యాదవ్‌ను బీఆర్ఎస్ పార్టీ నుంచి తొలగించాం

### బండా నరేందర్‌రెడ్డి, చాడ కిషన్‌రెడ్డి


నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ అభ్యర్థిని ప్రకటించిన తర్వాత కూడా పిల్లిరామరాజుయాదవ్ అభ్యర్థికి వ్యతిరేకంగా ప్రచారం చేయడమే గాక సమావేశాలు నిర్వహించి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున పిల్లిరామరాజును బీఆర్ఎస్ పార్టీ నుంచి తొలగించినట్లు బీఆర్ఎస్ నాయకులు బండా నరేందర్‌రెడ్డి, చాడ కిషన్‌రెడ్డి, నిరంజన్ వలిలు ఒక ప్రకటనలో తెలిపారు. రామరాజు సమావేశాలకు బీఆర్ఎస్‌కు సంబందం లేదని ఆ సమావేశాలకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు వెళ్లరాదన్నారు. ఒక వేళ ఆ సమావేశాలకు ఎవరైనా వెళితే వారిని పార్టీ నుంచి తొలగిస్తామని వారు తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహానికి, చిత్ర పటానికి నివాళి



దేవరకొండ, మేజర్‌న్యూస్ ః నియోజకవర్గంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, చిత్ర పటానికి శనివారం బహుజన ప్రజా సంఘాల ఆద్వర్యంలో పూలమాల వేసి నివాళి అర్పించారు. సంఘాల నాయకులు మాట్లాడుతూ గౌతమ బుద్ధుని ఆశయాలు సాధించాలని, అంబేద్కర్ బుద్ధుని మతం స్వీకరించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వెంకటయ్య, రాజారం, సైదులు, శ్రీరామదాసు వెంకటచారి, బాస్కరచారి, అంజయ్య, సీతాపతి వెంకటయ్య పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిక



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ ః మండలంలోని కాకులకొండారంలో బీఆర్‌ఎస్‌కు చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. శనివారం నల్లగొండ లోని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్యల ఆద్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో తండు వెంకన్న, ఆవుల లక్ష్మినారాయణ, ఆవుల జనార్ధన్ యాదవ్, పాలకూరి పవన్, పాలకూరి బిక్షమయ్య, చనగోని మనోహర్, ఎశబోయిన రమేష్‌యాదవ్, పందుల జయశంకర్, కుడుతాల నాగరాజు, మామిడి అంజిరెడ్డి, తండు అచ్చాలు, కోల లవయ్య, మామిడి శివశంకర్‌రెడ్డి, కుడుతాల నరేందర్, కుడుతాల విజయ్‌కుమార్, గండి చెరువు వెంకన్నగౌడ్, సతీష్, శంకరయ్య ఉన్నారు.

**తుర్కపల్లి ః** మండలం నాగాయిపల్లి తండా నుంచి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల



అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో ధరవత రవినాయక్, బానోతు నరేష్‌నాయక్, ధరవత నరేందర్‌నాయక్, బుక్యా హర్యా, బానోతు యాదగిరితో పాటు 150 మంది కాంగ్రెస్‌లో చేరారు. వీరిని ఐలయ్య పార్టీకండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధనావత్ శంకర్‌నాయక్, ధనావత్ భాస్కర్‌నాయక్, కోమరిసెట్టి నరసింహులు, చాద భాస్కర్‌రెడ్డి, కానుగంటి శ్రీనివాసయాదవ్, ధనావత్‌మోహన్‌బాబు నాయక్, శేఖర్‌రెడ్డి, బూక్యా రాజారామ్‌నాయక్, చైతన్య మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# మూడవ సారి బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తుంది

(మొదటిపేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ రెగట్టే మల్లికార్జున రెడ్డి,మున్సిపల్ చైర్మన్ రాచకోండ శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు యల్లపురెడ్డి యాదగిరి రెడ్డి, సెది రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సోమా యాదగిరి, మున్సిపల్ వైస్ చైర్మన్ మురారీ శెట్టి ఉమా రాణి కృష్ణ మూర్తి, నడికుడి వెంకటేశ్వర్లు, కోండ జానయ్య గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, వెంకన్న, కౌన్సిలర్స్, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న 9వ జోనలు క్రిడలు

## సంతృప్తికరంగా వసతులున్నాయి

## ప్రిన్సిపాల్ పద్మ, ఆర్గనైజింగ్ సెక్రటరి డి.జ్యోతి







డిండి, మేజర్‌న్యూస్ ; సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాలలో రెండవ రోజు 9వ జోనలు క్రిడలు ముమ్మరంగా కొనసాగాయి. విద్యార్ధులకు, సిబ్బందికి తగిన విదంగా వసతులు కల్పించబడ్డాయని సంస్త ప్రిన్సిపాల్ పద్మ, ఆర్గనైజింగ్ సెక్రటరి డి.జ్యోతి అన్నారు. అన్ని రంగాల్లో విద్యార్దినీలు తమ ప్రతిభను కనపర్చుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. రెండవ రోజు విజేతలుగా నిలిచినవారు..... అండర్ 19 విబాగంలో లంగ్‌జెంప్ ప్రదమస్తానం డిండికి చేందిన బానుప్రియ, ద్వితియ స్తానం నకిరేకల్‌కు చేందిన మహేశ్వరి, తృతియస్తానం డిండికి చేందిన జయంతి, నిలిచారు. అండర్-17 విబాగంలో 150 మీటర్ల పరుగు పందెంలో డిండికి చేందిన నందిని, పి.యమున ప్రదమ, ద్వితిస్తానం పోందారు. అండర్ 19 విబాగంలో1500 పరుగు పందెంలో డిండికి చేందిన రజిత ప్రదమ స్తానం సాదించారు. కట్టంగూర్‌కు చేందిన పి.రాజ్యలక్ష్మి ద్వితియ స్తానం పోందారు. తృతియ స్తానం డిండికి చేందిన కవిత పోందింది. అలాగే బ్యాట్‌మెంటన్, కోకో, వాలిబాల్, కబడ్డి, క్యారమ్స్ ఆటలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మ మాట్లాడుతు ఆటలు విద్యార్ధినీలకు మానసిక శారీరక బలాన్ని పెంచుతాయని, ఆటల్లో గెలుపు ఓటమీలు సహజమైనవని ఆందోళన పడవద్దని సూచించారు. క్రిడల్లో రాణించిన విద్యార్ధినీలను ఆమే అభినందించారు. ఈ కార్యక్రమంలో జోనల్ స్పోర్ట్స్ ఓవరాల్ ఇనాచార్జి జ్యోతిర్మయిదేవి. ఆర్గనైజింగ్ సెక్రటరి వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, మధుబిందు, పిడీలు, పిఇటీలు సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# క్రీడలకు క్రీడాకారులకు వనపర్తి సేవాదళం ట్రస్ట్ అన్ని వేళలా సహకారం

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని,క్రీడలు దేహదారుఢ్యానికి దోహదం చేస్తాయని వనపర్తి సేవాదళం ట్రస్ట్ చైర్మన్ వనపర్తి లక్ష్మీనారాయణ అన్నారు. శవివారం నడిగూడెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానవ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించిమాట్లాడారు. అంతేకాకుండా ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో క్రీడా పోటీలు నిర్వహించుకోవాలన్నారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఓటమి గెలుపునకు నాంది పలుకుతుందని గుర్తుచేశారు. అనంతరం ఆయన వనపర్తి సేవాదళం ట్రస్ట్ ద్వారా క్రీడాకారులకు టీ షర్ట్స్ అందజేశారు. అనంతరం క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి వారిని ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి బాణాల కవిత నాగరాజు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, శీలం గోపి,గుండువిజయ రామారావు, మానవహక్కుల రక్షణ సమిత స్టేట్ ప్రెసిడెంట్ పందిటి క్రాంతి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేకూరి శివ,బీసీ సంఘం కోదాడ డివిజన్ ప్రెసిడెంట్ కాసాని శివ, వేపురి సుధీర్ పెరెల్లికోటి, గుండు విజయ రామారావు, కాసాని వెంకన్న, వంశీ, శ్యామ్ తదితరులు పాల్లొన్నారు.

## కాంగ్రేస్ ఆరు గ్యారెంటి పథకాలతో

# డిండి మండల పరదిలో ఇంటింటి ప్రచారం

## కాంగ్రేస్ మండల నాయకులు మల్లేష్ నాయక్



డిండి, మేజర్‌న్యూస్; తెలంగాణ కాంగ్రేస్ పార్టి ప్రకటించిన ఆరు గ్యారెంటి హామి పథకాలను త్వరలో డిండి మండల పరదిలోని ప్రతి గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించనున్నట్లు కాంగ్రేస్ మండల పార్టి నాయకులు మూడావత్ మల్లేష్ నాయక్ అన్నారు. ఆయన శనివారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతు, వరంగల్ రైతు డిక్లరేషన్‌తో పాటు హైద్రాబాద్ యూత్ డిక్లరేషన్ విజయ్‌బేరి గ్యారెంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెలుతామని అన్నారు. 1) మహాలక్ష్మి పథకం,2) రైతు బరోసా,3) గృహలక్ష్మి,4) ఇందిరమ్మ ఇండ్లు, 5)యువ వికాస్, 6)చేయుత పెన్షన్ పథకాలు ప్రజాదరణ పోందనున్నాయని అన్నారు.

# సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ నాయక్‌కు ఘన సన్మానం





కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : కోదాడ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా భాధ్యతలు చేపట్టిన డాక్టర్ దశరథ నాయక్‌ను టీజీయూఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. టీజీయూఎస్ జిల్లా అధ్యక్షుడు బానోతు రామా నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగ్గు నాయక్, రఘు నాయక్, బావా సింగ్, సైదులు, రామకృష్ణ, సైదులు నాయక్, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, సైదా నాయక్, నాగేశ్వరరావు, చాంపా నాయక్, మోతీలాల్, బాలాజీ పాల్గొన్నారు.

# రామలక్ష్మీపురంలో ఘనంగా పూజలు

## జమ్మి చెట్టు నాటిన మహిళా భక్తులు



కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : రామలక్ష్మీపురంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు జమ్మి చెట్టు నాటారు. దసరా పండుగ సందర్భంగా ఎంగిలి పువ్వు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ కొప్పుల వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ అన్నెం బుచ్చమ్మ, పార్వతమ్మ, అన్నెం విజయలక్ష్మి, అన్నెం సునీత, పుష్ప, జ్యోతి, అన్నెం వెంకటరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# పోలీసుల ముమ్మర తనిఖీలు

## 180000 సీజ్, చింతపల్లి ఎస్సై డి.సతీష్ రెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున మండల వ్యాప్తంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చింతపల్లి ఎస్సై డి. సతీష్ రెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరూ 50 వేల కంటే ఎక్కువ తీసుకెళ్తే సంబంధించిన పత్రాలు చూపించాలని ఆయన అన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు. ఈరోజు వాహన తనిఖీలో భాగంగా చింతపల్లి శివారులో ముగ్గురు వ్యక్తుల నుండి 1,80,000 సీజ్ చేసినట్లు తెలిపారు. ఇస్లావత్. వంశీ 55000, శ్రీ గిరి, చక్రవర్తి నాగార్జునసాగర్ 75000 బత్తుల శివరాజు మాచర్ల మండలం ఆంధ్ర 50 వేలు.



***మునుగోడు :*** ఎన్నికల నిబంధనల్లో బాగంగా శనివారం మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన వర్కల శ్రీశైలం తండ్రి అంజయ్య సెంట్రింగ్ పని మీద కారులో లక్ష రూపాయల నగదును ఆధారాలు లేకుండా తీసుకెళుతుండటంతో కారును తనిఖీ చేసిన పోలీసులు పట్టుకుని నగదును సీజ్ చేసినట్లు ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు తెలిపారు.



***అడవిదేవులపల్లి :*** మండల కేంద్రంలో ఎన్నికల కోడ్‌లో బాగంగా వాహనాలు తనికి చేస్తుండగా సాగర్ టైల్ పాండ్ దగ్గర చెక్ పోస్టు వద్ద చేసిన వాహనాల తనిఖీలో లక్షా 11 వేల రూపాయలు సీజ్ చేసినట్లు ఎస్ఐ హరిబాబు తెలిపారు. ఆయన మాట్లాడుతు మండలంలో 12 లీటర్ల సారా, ఆరు బెల్టు షాపులలో 30 లీటర్ల మందు సీజ్ చేసామన్నారు.

***డిండి ;*** ఎన్నికల నిబందలన ప్రాకారం ,పై అదికారుల ఆదేశాను సారం రోజువారిగా



శనివారం డిండి యస్.ఐ సైదులు తన సిబ్బందితో హైద్రాబాద్ శ్రీశైలం ప్రదాన రహాదారిలో వాహనాల తనిఖి నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రతి వాహనాన్ని తనిఖి చేస్తుండగా డిండికి చేందిన సింకారు మల్లాజి వద్ద నిబందలనకు విరుద్దంగా లక్ష రుపాయకలకు పైగా వుండడంతో వాటిని సీజ్ చేసినట్లు యస్.ఐ సైదులు తెలిపారు. వాటికి సంబందించిన తగిన వివరాలను అదికారులకు చూయించి తమ డబ్బులు తీసుకొవాల్సి వుంటుందని తెలిపారు. ఈ సందర్బంగా యస్.ఐ మాట్లాడుతు, ఎన్నికల నిబందలనకు ఎవరు విరుద్దంగా ప్రవర్తించిన చట్టపరమైన చర్యలు వుంటాయని హెచ్చరించారు. నిబందనలకు విరుద్దంగా ఎవరు డబ్బులతో రావద్దని ఇండ్ల వద్ద సైతం అదిక మొత్తంలో నిల్వ వుంచరాదని, వుంచినచో తనికిలో ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ఈ తనిఖీలు వుంటాయన్నారు. ఎన్నికల నియమావాలిపై అందరు అవగాహన పెంచుకొవాలని సూచించారు.

# నయానగర్ బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ రెవరెండ్ డాక్టర్ వి ఏసయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఇజ్రాయిల్ – పాలస్తీనా





యుద్ధం త్వరగా ముగియాలని ప్రార్థనలు చేశారు. క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యురాలు వి.జానకి ఏసయ్య, జగ్గు నాయక్, మేరమ్మ, సునీత, జ్యోతి పాల్గొన్నారు.

# వర్తక సంఘంలో చేనేత, హస్త కళా ప్రదర్శన







కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : వర్తక సంఘంలో చేనేత, హస్త కళా ప్రదర్శన ఆకట్టుకుంటున్నది. కలంకారీ శారీస్, డ్రస్ మెటీరియల్స్, బెడ్ షీట్స్, లుంగీలు, పోచంపల్లి, ప్రొద్దుటూరు, మంగళగిరి, గద్వాల్ తదితర చేనేత ఉత్పత్తులు, కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, మంచి ముత్యాలు తదితర ఉత్పత్తులు ఈ నెల 20 వ తేదీ వరకు అమ్మకాలకు సిద్ధంగా ఉంటాయని నిర్వాహకులు పవన్ కుమార్ తెలిపారు. పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పూస బాల కిషన్ జన్మదినం

రామన్నపేట, మేజర్‌న్యూస్ః మండలంలోని ఇంద్రపాల్ నగరంకు చెందిన కాంగ్రెస్ నాయకులు పూస బాలకిషన్ జన్మదినం సందర్భంగా బోగారంలోని శ్రీ సాయిరామ పంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన వేడుకకు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై కేకు కట్ చేసి బాలకిషన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ పూస బాల నర్సింహ, గోదాసు పృథ్వీరాజ్, ఎంపీటీసీ సభ్యులు మాదూరి జ్యోతి, మహిళా



సంఘం అధ్యక్షురాలు గాదె శోభారాణి, వనం చంద్రశేఖర్, పున్న రమేష్, గంపల రామచంద్రరెడ్డి, నల్ల వెంకటరెడ్డి, జెల్లా వెంకటేశం, పెద్దబోయిన వెంకటేశం, ఎం.డి. అక్రమ్, చిల్లర కైలాసం, కూనూరు గోపాల్, కోట సుధాకర్, అయ్యాడ నర్సిరెడ్డి, కీస కిరణ్, మిర్యాల మల్లేశం, గుండాల సతీష్ పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహ భావాలు పెంపొందుతాయి

## మునగాలలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన సర్పంచ్ ఉపేందర్



మునగాల,మేజర్‌న్యూస్ :క్రీడల తో స్నేహ భావాలు పెంపొందుతాయని మునగాల సర్పంచ్ చింతకాయల ఉపేందర్ అన్నారు.శనివారం మునగాల లో కోదాడ డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు.క్రీడలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు.ఈకార్యక్రమం లో యంవైసిసి జట్టు సభ్యులు షేక జాని బాబా,ఈ జాను సుందర్,ఎమ్ శ్రీను,ఎమ్ఆర్‌సి, జిల్లా జాను,యం.డి యాకూబ్,ఎం సుధాకార్ తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రవల్లిక ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యే



వలిగొండ, మేజర్‌న్యూస్ః గ్రూప్ 2 పరీక్ష వాయిదా పడిందని మనస్తాపానికి గురై హైదరాబాద్‌లో ప్రయివేటు హాస్టల్‌లో ఆత్మహత్య చేసుకుని చనిపోయిన నిరుద్యోగ విద్యార్థిని ప్రవల్లికది ఆత్మహత్య కాదని ముమ్మాటికి ప్రభుత్వ హత్యే అని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు అన్నారు. ఆయన శనివారం వలిగొండలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిరుద్యోగులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, విద్యార్థి మరణిస్తే కనీసం వారి కుటుంబానికి భరోసా ఇచ్చే సమయం లేదన్నారు. మృతురాలి కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేముల జ్యోతిబస్, ఉదయ్, ఫర్దిన్ పాల్గొన్నారు.

# మునుగోడు టికెట్ ముదిరాజ్‌కు ఇవ్వకుంటే అన్ని పార్టీలను ఓడిస్తాం



## నారబోయిన రవి

మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు అసెంబ్లి టికెట్ ముదిరాజ్‌లకు ఇవ్వకుంటే అన్ని పార్టీలను ఓడిస్తామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గ టికెట్‌ను ముదిరాజ్‌లకే కేటాయించాలని డిమాండు చేసారు. గెలుపు ఓటములను నిర్ణయించే శక్తి ముదిరాజ్‌లకే ఉందన్నారు. నేడు చండూరులో జరిగే ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభకు ప్రతి ముదిరాజ్‌తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు.

సూర్య



# వృథాగా మిషన్ భగీరథ నీరు



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : తిరుమలగిరి మున్సిపాలిటీ 7వ వార్డులో వలిగొండ తొర్రూర్ ప్రధాన రహదారి వెంబడి మిషన్ భగీరథ పైపు లీకై నెల రోజులకు పైగా నీరు వృథాగా పోతుంది. అక్కడి నుంచే డ్రైనేజీనీరు వెళుతుందని మంచినీరు కలుషితం అవుతుంది. నీరు వృథాగా పోతున్న కలుషితం అవుతున్న మున్సిపాలిటీ అధికారులలో, సిబ్బందిలో ఎలాంటి కదలిక లేదు.

# దుర్గామాత ఆలయంలో పూజలు



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని బీసీ కాలనిలోని ఆంజనేయ స్వామి, దుర్గామాత ఆలయంలో ఆలయ నిర్మాణదాత జెడ్పీటీసీ తనయుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డితో పాటు భక్తులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా దుర్గామాత ఉత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వసుకుల కాశయ్య, అంజి, వసుకుల శ్రీను, గుమ్మడవెల్లి జనార్ధన్, తోటపల్లి కృష్ణ, తోటపల్లి వెంకటయ్య, తోటపల్లి శ్రీను, అందుగుల జానయ్య, పూజారి బిక్షం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా పారుపల్లి గ్రామం

## - బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా శనివారం రాజపేట మండలం పారుపల్లి గ్రామం నుండి పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సమక్షంలో పారుపల్లి గ్రామానికి చెందిన ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాపోలు లక్ష్మరెడ్డి, మాజీ ఎంపీటీసీ రావుల బాలరాజు, మాజీ సర్పంచ్ వీరయ్య, పాల సంఘం ఛైర్మన్ కాలే నరసింహులుతో పాటు మండలంలోని అన్ని పార్టీల సీనియర్ నాయకులు తదితరులు, సుమారు 200మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా అలేరు అసెంబ్లీ ఎన్నికల్లో బీర్ల ఐలయ్యని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

# గాదరి కిషోర్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

## తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : రాబోయే ఎన్నికల్లో గాదరి కిషోర్ కుమార్ అని అత్యధిక మెజార్టీ గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య

# కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

## ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ఈనెల 16న భువనగిరిలో జరిగే ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు మండల వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కాందాడి భూపాల్ రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు సీత వెంకటేష్, టై అండ్ డై అధ్యక్షుడు తడక రమేష్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ రావుల శేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి, పెద్దల చక్రపాణి, కుడికాల అఖిల బలరాం, సర్పంచ్ పీసర్ల మంజుల మహిపాల్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శిలు చిలువేరు బాల నరసింహ, బంధారపు లక్ష్మణ్ గౌడ్, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి గునిగంటి మల్లేష్, సింగిల్ విండో డైరెక్టర్ కంబాలపల్లి సత్తయ్య, కో ఆప్షన్ సభ్యులు జల్ది నరసింహ, రావుల లావణ్య శ్రీనివాస్, నాయకులు అంకం పాండు, జినుకల యాదగిరి, చేరాల నరసింహ, వంగూరి పెంటయ్య, చింతకింది కిరణ్, సీత శ్రవణ్, సిలువేరు శేఖర్, తంగెళ్ల దశరథ, బాల్ రెడ్డి, ప్రవీణ్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సమావేశం



రామన్నపేట, మేజర్‌న్యూస్ః మండలంలోని దుబ్బాకలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో టీపీసీసీ మాజీ రాష్ట్ర కార్యదర్శి దైద రవీందర్ పాల్గొని మాట్లాడారు. నకిరేకల్ నియోజక వర్గంలో కాంగ్రెస్‌లో జరిగిన పరిణామాలపై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కొత్తవారిని తీసుకొని వచ్చి పార్టీ టికెట్ ఇస్తామని చెబుతుండటంతో మొదటి నుంచి కాంగ్రెస్ జెండా మోసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు అభద్రత భావానికి గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, దుబ్బాక మాజీ సర్పంచ్ గుండాల నర్సింహ, గుండాల సతీష్, గుండాల యాదయ్య, మిర్యాల మల్లేశం, సెట్టి శేఖర్, గట్టు రాములు, గుండాల వెంకన్న, పుట్టలస్వామి, ఎటెల్లి కృష్ణ, గట్టు నరేందర్, కంబాలపల్లి శాంతికుమార్, గట్టు బాలు, గుండాల మోహన్‌బాబు, గుండాల శివ, గట్టు శివకుమార్, మామిడి నవీన్, శివ, గ్యార వినయ్, ఇంజమూరి శేఖర్, తోట సాయి పాల్గొన్నారు.

# కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు






యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినరసింహస్వామి పుణ్య క్షేత్రంలో శనివారం అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణం తో పాటు సుదర్శన నరసింహ హెూమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హెూమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వారబంధన. శనివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 10,47,537. శనివారం కొండపైన ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ పాములపర్తి రామారావు ఎండి ఆయుర్వేదం కేరళ దేవస్థానం సిబ్బంది, భక్తులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి ప్రారంభించారు.

# బుద్ధవనంలో ధర్మ దీక్ష దినోత్సవం





నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ః సాగర్‌లోని బుద్ధవనం ప్రాజెక్టులో శనివారం ధర్మ దీక్ష దినోత్సవం నిర్వహించినట్లు బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య అన్నారు. అంబేద్కర్ బౌద్ధ ధర్మాన్ని స్వీకరించిన అక్టోబరు 14న బౌద్ధ మతస్తులు ధర్మదీక్ష జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా నాగపూర్ నాగలోక బుద్ధ విహార్ నాగార్జున ఇన్టిస్యూట్ అధ్యక్షులు లోకమిత్ర, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య లింగాద్రి, సికింద్రాబాద్ మహాబోది బుద్ధ విహార్‌కు చెందిన బౌద్ధ బిక్షువు సంఘ పాలలు హాజరై భౌద్ధ ధర్మ విశిష్టత తెలిపారు. వారు మాట్లాడుతు సమాజంలో రుగ్మతలు పోవడానికి బుద్ధుని బోధనలే శరణ్యమన్నారు. బుద్ధవనం బౌద్ధ విషయ నిపునుడు ఈమని శివనాగిరెడ్డి లోకమిత్ర బుద్ధుని గురించి వివరించిన అంగ్ల ప్రసంగాన్ని తెలుగులో అనువదించి మాట్లాడారు. బుద్ధవనం ఓఎస్‌డీ కె. సుదన్‌రెడ్డి ఆద్వర్యంలో అతిథులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యూజిలాండ్‌కు చెందిన బౌద్ధ అబిమాని శ్రీదర్, నల్లగొండకు చెందిన కవి గోనారెడ్డి, బెల్లి యాదయ్య, బుద్ధవనం అధికారి ఆర్. శ్యాంసుందర్‌రావు పాల్గొన్నారు. అంతకు ముందు బుద్ధుని విగ్రహానికి పూజలు చేసిన సంఘ పాల, లింబాద్రి, లోకమిత్ర అతని శిష్యులు బుద్ధ విగ్రహ పాదాలపై పూలదండలు ఉంచి నివాళి అర్పించారు.

# ఎంగిలి పూల బతుకమ్మ



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బతుకమ్మ పండుగ మొదటి రోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఎంగిలిపూల బతుకమ్మ పెర్చే కార్యక్రమంలో పాల్గొన్న నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్. తెలంగాణ పండగ సాంప్రదాయ సంస్కృతి తెలిపి రంగురంగుల పూలతో బతుకమ్మని పేర్చి కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపిన నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్.

**భూదాన్‌పోచంపల్లి :** భూదాన్‌పోచంపల్లి పురపాలక, మండల వ్యాప్తంగా ఎంగిలి



పువ్వు బతుకమ్మ పండుగను శనివారము మహిళలు కన్నుల పండుగగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు రకరకాల పువ్వులను తెచ్చి బతుకమ్మను పేర్చి వారి వారి వీధులలో బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలాడుతూ ఘనంగా బతుకమ్మ పండుగను కోలాహలంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కనుముకుల గ్రామంలో జెడ్పిటిసి పుష్పలత మల్లారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ మహిళలతో కలిసి బతుకమ్మను చేసి వేడుకను జరుపుకున్నారు.

**తిరుమలగిరి :** మహిళలు ఘనంగా తిరుమలగిరిలో ఎంగిలి పూల బతుకమ్మ



చేసారు. సందర్భంగా రంగుల పూలతో గౌరమ్మను అలంకరించి పూజలు చేసారు.



**రామన్నపేట :** మండల కేంద్రంలోని వివేకానందాస్ డివైన్ మోడల్ స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు జరిగాయి. విద్యార్థినులు రకరకాల పూలతో బతుకమ్మలు అలంకరించి ఆట పాటలతో చూపరులను అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు తిరుగుడు మల్లికార్జున్, కనగల్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మమత, ఉపాధ్యాయులు అస్మ, మల్లేష్, శ్రీనివాస్,స్వామి, లింగస్వామి, సంతోష్, కిషన్, సుధారాణి, అనిత, శాంతి, సునిత, ధనమ్మ, అశ్వని, లావణ్య, హరిత, సరిత, సులక్షణ పాల్గొన్నారు.

**నూతనకల్ :** శనివారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ప్రజలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలు, మహిలలు రంగుల పూలుతో బతుకమ్మను పేర్చి ఇంట్లో గౌరి మాతను నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామ వీధులలో ఊరేగింపుగా బయల్దేరి బతుకమ్మ ప్రాంగనాల వద్ద మహిళలంతా ఒక చోట చేరి



ఉయ్యాలలు ఊగుతు పాడుతు చప్పట్లతో అలరించారు. ఈ వేడుకల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**వలిగొండ :** మండల పరిధిలోని పైల్వాన్‌పురంలో ఏజెఆర్‌పౌండేషన్ వ్యవస్తాపకులు



ఎలిమినేటి జంగారెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలకు తెలంగాణ గాయని రేలారే రేలా గంగ పాల్గొని ఆట పాడలతో ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడారు. మహిళలు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి తెచ్చారు. ఈ కార్యక్రమంలో సుదర్సన్‌గౌడ్, ఎలిమినేటి మనోజ్‌రెడ్డి, మనిద్‌రెడ్డి, కుటుంబ సభ్యులు, యువతులుపాల్గొన్నారు.

**చింతపల్లి :** చింతపల్లి మండల వ్యాప్తంగా బతుకమ్మ పండుగ వేడుకలు మహిళలు



ఘనంగా నిర్వహించారు. తీరొక్క పాటలు పాడుతూ బతుకమ్మ విశిష్టతను వివరించారు. విద్యార్థులకు సెలవులు ప్రకటించడంతో, గ్రామాలలోకి వచ్చిన బంధువులు, మహిళలతో గ్రామాలలో పండుగ వాతావరణం ఏర్పడ్డది. మాల్ వెంకటేశ్వర్ నగర్ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్ గ్రామ ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రామలింగేశ్వర స్వామి దేవాలయంలో చైర్మన్ మల్లోజు జెగన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులు రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అందజేశారు. గొల్లపల్లి గ్రామంలో జడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. కంకణాల కుటుంబ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**నకిరేకల్ :** తెలంగాణ ఆడపడుచుల పండగ బతుకమ్మ. నకిరేకల్ పట్టణంలోని



చీమల గడ్డ కాలనీలో సుభష్ యూత్ ఆర్గనైజేషన్ ఆద్వర్యంలో శనివారం ఎంగిలి పువ్వ బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి పూలు సేకరించి చక్కగా అమర్చి సాయంత్రం బందు మిత్రులతో బతుకమ్మ పాటతో చక్కగా ఆడి పాడారు. ఈ సంబరాలలో సుభాష్‌యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు తుమ్మల వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు యలగందుల నాగరాజు, కారంగి నాగరాజు, భూపతి శంకర్, కుక్కడపు శ్రీకాంత్, కమిటీ సభ్యుతలో మహిళలు, పిల్లలు ఉన్నారు.



**మునుగోడు :** మునుగోడు మేజర్ గ్రామ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు సతీమని, కోడళ్లతో కలిసి బతుకమ్మలు పేర్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు ఎంగిలిపూల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

**బీబీనగర్ :** తొమ్మిది రోజులు ఊరు వాడ పట్టణలు మొదలుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత వైభవంగా తెలుగింటి ఆడపడుచులు అందగా తీరొక్క పువ్వులతో పేర్చి ముస్తాబు చేసి ఆడే బతుకమ్మ పండుగా ఎంగిలిపువ్వుతో బతుకమ్మతో శనివారం నుండి ప్రారంభం అయి అంబరాన్ని అంటాయి.మండలకేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఎంగిలిపువ్వు బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ గోళి ప్రణీతపింగల్ రెడ్డి,స్థానిక సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మీశ్రీనివాస్ పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి. పాడారు.ఈ సందర్భంగా జెడ్పిటీసీ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకమ్మ పండుగకు ఆదరణ పెరిగిందని తెలిపారు.తొమ్మిది రోజుల పాటు జరిగే బతుకమ్మ సంబరాలను మహిళలు,చిన్నారులు ప్రశాంతమైన వాతావరణంలో అంగరంగ వైభవంగా జరుపుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో మహిళలు,చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులకు బతుకమ్మ సంబరాలు



ప్రత్యేకం, అందులో భాగంగా శనివారం అమావాస్య ఎంగిలి పూలు బతుకమ్మతో ఈ ఆట ప్రారంభం మొత్తం 11రోజులు ఈ బతుకమ్మ సంబరాలు జరుపుకుంటారు. దేశంలో ప్రత్యేకం తెలంగాణా రాష్ట్ర బతుకమ్మ సంబరాలు, ఇప్పుడు ఉన్న తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అయినప్పటి నుండి ఈ సంబరాలు ప్రారంభంలో తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు బతుకమ్మ చీరలు కూడా పంపిణీ చేపట్టారు, ఈబతుకమ్మ పండుగ కుల మత చిన్న పెద్ద తేడాలు లేకుండా అందరూ జరుపుకుంటారు. అందులో భాగంగా యాదగిరిగుట్ట పట్టణంలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి.

**ఆత్మకూర్‌ఎం :** మండల కేంద్రం వీర్ల చెరువు బతుకమ్మ ఘాట్ వద్ద ఎంగిలిపూల



బతుకమ్మ సంబరాలు ప్రారంబబయ్యాయి.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయి కోడే నగేష్, ఎంపీటీసీ యాస కవిత ఇంద్రరెడ్డి, ఉప సర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్, యాస లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీవో రవి, పీఆర్ఎస్ ఈ తిరుపతయ్య, సరే ల్యాండ్ రికార్డ్సు ఏడీ శ్రీనివాసులు, జిల్లా పౌర సరఫరా అధికారి వెంకటేశ్వర్లు డీఎం నాగేశ్వర్‌రావు,

# నకిరేకల్ గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగురడం ఖాయం



చిట్యాల, మేజర్‌న్యూస్ః నకిరేకల్ గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగురుతుందని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వెలిమినేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వీరేశంను సన్మానించారు. అనంతరం వీరేశం మాట్లాడుతూ అందరు కలిసి గెలిపించిన ఎమ్మెల్యే పార్టీ మారి కాంగ్రెస్ కార్యకర్తలపైనే అక్రమ కేసులు పెట్టారన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ మేనిపేస్టోలో ప్రకటించిన పథకాలను తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తామని పలువురు నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మినరసింహ, కందిమల్ల శిశుపాల్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, కాటం వెంకటేశం, సుర్కటి సత్తిరెడ్డి, దేశబోయిన మల్లమ్మ, కాటం సత్తయ్య, అంతటి పారిజాత నరసింహగౌడ్, చీమల వీరేశం, కొంపెల్లి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

సూర్య



# ఈబీసీ విద్యార్థులకు స్కాలర్ షిప్‌ల పంపిణీ



నల్లగొండ అర్బన్, మేజర్‌న్యూస్ః విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో అవగాహన కలిగి ఉండాలని ప్రముఖసామాజికవేత్త ఏచూరి భాస్కర్ అన్నారు. నల్లగొండలోని మైనార్టీ భవన్‌లో శనివారం నిర్వహించిన మెరిట్ విద్యార్థులు 177 మందికి ఇదార ఏ ఇకామత్కానా బహదూర్ ఖానా ఆద్వర్యంలో మెరిట్ స్కాలర్ షిప్‌లు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు జాహెడ్ హుస్సేన్, ఖురేషి, అహ్మద్ ఖలీం, రాజియోద్దీన్, ఖలీం, జఫీజ్, షాహిద్, గులాం జిలాని పాల్గొన్నారు.

# రాజీవ్ స్మారక ట్రస్టు ఆద్వర్యంలో ఆర్థిక సాయం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః మున్సిపల్ పరిధిలో లక్కారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు లందగిరి బీమయ్య తండ్రి కొద్ది రోజుల క్రితం మరణించారు. రాజీవ్ స్మారక ట్రస్టు చైర్మన్ డా. మాదవరెడ్డి సహకారంతో వారి కుటుంబ సభ్యులకు 15 వేలు ట్రస్టు కార్యదర్శి ఎం.డి. ఖయ్యూం, నల్ల నర్సింహాలు సాయం చేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుర్వి నరసింహగౌడ్, ప్రధాన కార్యదర్శి పందుల రాజేష్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కేతరాజు అచ్చయ్య పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ః మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెంలో శ్రీ పిరంగిపురం ముత్యాలమ్మ వారి విగ్రహ ప్రతిష్ట ఉత్సవం పురస్కరించుకుని శనివారం అమ్మవారి విగ్రహాన్ని సాయి బాబా దేవాలయం నుంచి ముత్యాలమ్మ గుడి వరకు ఊరేగింపుగా గ్రామస్తులు తీసుకెళ్లారు. గణపతిపూజ, పన్యావాచకం, రక్షాబందనం, దీక్షదారణ, యగాశాలప్రవేశం, అఖండ దీపారాదన, అమ్మవారి విగ్రహానికి జలాదివాసం పురోహితులు చేసారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బండమీది మల్లేశం, మాజీ సర్పంచ్ ఎర్రగోని నరసింహ, దివిస్ జీఎం పెండ్యాల సుధాకర్, శివప్రసాద్, అంకిరెడ్డిగూడెం సర్పంచ్ ముద్దం సుమిత్ర సత్తయ్యగౌడ్, వార్డు మెంబర్ బొమ్మని సాయిరాంగౌడ్, ఊదర నరసింహ, ఎర్రగోని లింగస్వామి, ఎర్రగోని సత్తయ్య, మల్లేశం శ్రీను, పిల్ల నరేష్, బోస్, శంకర్ పాల్గొన్నారు.



# చంద్రబాబు త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు


## జగన్ అవినీతి పాలనకు రోజులు దగ్గర పడ్డాయి

## టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ః మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబును ఏ తప్పు చేయకపోయినాచట్టవిరుద్దంగా అరెస్టు చేసి 36 రోజులుగా జైలులో పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి, మునుగోడు నియోజక వర్గ ఇన్‌చార్జి ఐలయ్యయాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఆందోలు మైసమ్మ దేవాలయంలో అస్వస్తతకు గురైన చంద్రబాబు త్వరగా కోలుకోవాలని జైలు నుంచి బయటకు రావాలని కోరుతు ఆయన పూజలు చేయించారు. చంద్రబాబు అస్వస్తతకు గురి కావడం, బరువు తగ్గడంతో ప్రజలంతా ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. చంద్రబాబుకు ఏమి జరిగినా జగన్ ప్రబుత్వమే బాధ్యత వహించాలన్నారు. చంద్రబాబు అరెస్టుకుట్రలో ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రమేయం ఉన్న పార్టీలకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుమ్మడి గోవర్ధన్‌రెడ్డి, మారగోని అశోక్, తడక కోటేశ్వర్, ఉపేంద్రచారి, కొలను వేణుగోపాల్‌రెడ్డి, నెట్టు శ్రీకాంత్, నగేష్, సాయి, సింగిరెడ్డి జంగారెడ్డి, శ్రవణ్, మురళి పాల్గొన్నారు.

# బుద్దవనం సందర్శించిన దక్కన్‌కాలేజి విద్యార్థులు





నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ ః నాగార్జునసాగర్‌లో నిర్మించిన బుద్ధవనం ప్రాజెక్టు తమను ఆకట్టుకుందని పూణా డెక్కన్ కాలేజి, ఎంఎ పురావస్తు శాస్త్ర విద్యార్థులు అన్నారు. ఆచార్యగన్‌వీర్ ఆద్వర్యంలో 40 మంది బుద్ధక్షేత్రాల అద్యయనంలో భాగంగా శనివారం బుద్ధవనం సందర్శించారు. బుద్దవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఆదేశాలపై బుద్ధవనం ప్రాజెక్టు బుద్ధిస్టు ఎక్సపర్టు కన్సల్‌లెంట్ , ఫ్లీచ్ ఇండియా పౌండేషన్, సీఈవో డా. ఈమని శివనాగిరెడ్డి విద్యార్థులకు బుద్ధవనంలో ఎంట్రన్స్ ప్లాజా, బుద్ధచరితవనం, జాతకవనం, ద్యానవనం, స్తూపవనం, మహాస్తూపాల గురించి వివరించారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృాఎతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృాఎతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చామని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృాఎతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా. చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది.

## కన్నెకంటి వెంకటేశ్వరచారి జన్మదినం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : బీజేపీ మాజీ జిల్లా కార్యదర్శి సింగిల్ విండో డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరచారి జన్మదినం సందర్భంగా పలువురు హాజరై కేక్ కట్ చేసి వెంకటేశ్వరచారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్కూరి బిక్షపతి, కొమ్ము యాదయ్య, సిందం లింగయ్య, డోగిపర్తి భాస్కర్, ఏలూరి రవి, యాదాసు లక్ష్మణ్, గుంటోజు కృష్ణమాచారి, శశికృష్ణాచారి, చంద్రశేఖర్‌చారి, మేడబోయిన ఉపేందర్, కూనూరు నవీన్, బూడిద కిరణ్, మామిండ్ల కృష్ణ, నరేష్ పాల్గొన్నారు.

## స్మశానవాటికకు వెళ్లే సీసీ రోడ్డు ధ్వంసం చేసిన వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలి

యాదగిరిపల్లి గ్రామస్తులు





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండలం యాదగిరిపల్లి పరిధిలో హాయగ్రీవ స్వామి ఆలయం ప్రక్కన గల స్మశానవాటికకు వెళ్లే సీసీ రోడ్డు ధ్వంసం చేసిన వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపిన యాదగిరిపల్లి గ్రామస్థులు. హాయగ్రీవ స్వామిఆలయ నిర్వాహకులు సీసీ రోడ్డును ధ్వంసం చేసారని ఆరోపిస్తున్న గ్రామస్తులు. హిందూ స్మశాన వాటిక సంబంధించి రోడ్డును తొలగించి మనోభావాలు దెబ్బ తీయవద్దని వారి పైన చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో పాపట్ల నరహరి, సీస కృష్ణ, శిఖ శీను, కాటంరాజు, రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మొక్కల రక్షణ వారోత్సవాలు




పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : నీరు పోసి మొక్కలను, ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని సింగారెడ్డి పాలెంలో మండల అధికారులు శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సరైన వర్షాలు లేకపోవడం వల్ల చాలా మొక్కలు చనిపోతున్నాయని, ముఖ్యంగా గత 25 రోజులు మండల వ్యాప్తంగా వర్షాలు లేకపోవడంతో మొక్కలను రక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా నీరు పోసి మొక్కను బతికించండి, ఓటు వేసి ప్రజావామ్యాన్ని కాపాడండి అంటూ నినాదాలు చేశారు. మండలంలో అన్ని గ్రామాలలో ప్రతి ఒక్కరు విధిగా పచ్చని చెట్లను పెంచాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాంపతి నాయక్, తహాసిల్దార్ మందడి మహేందర్ రెడ్డి, ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఏపీఓ రవి, ఎంపీవో నరేష్, ఏపిఎం అజయ్ నాయక్, ఈసీ ఏకస్వామి, అటవీశాఖ అధికారి గోవర్ధన్, సీసీలు చెన్నయ్య, సైదులు ఫీల్డ్ అసిస్టెంట్ కవిత వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**తిరుమలగిరి :** మొక్కలను రక్షించే వారోత్సవంలో బాగంగా తొండ గ్రామ



పంచాయతీలో నీరు నీరు పోసి మొక్కలను బతికించండి ఓటు వేసి ప్రజాస్వామ్యంను కాపాడండి అనే నినాదంతో గ్రామస్తులు ర్యాలీ చేసి మొక్కల రక్షణ, ఓటుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎస్టర్, రమణారెడ్డి, ఉమేషచారి, మారయ్య, యాకుబ్‌రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**మునగాల :** మొక్కల రక్షణ సమాజంలో అందరి భాధ్యత అని జడ్పీ సిఈఓ సురేష్ కుమార్ అన్నారు. శనివారం మునగాల మండల కేంద్రంలో నీరు పోసి మొక్కలను బ్రతికించండి... ఓటు వేసి ప్రజస్వామ్యాన్ని కాపాడండి అనే నినాదంతో చేపట్టిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. మండలంలో మొక్కల సంరక్షణ వారోత్సవాలు భాధ్యతతో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఎపిఓ శైలజా, ఎపిఎం నగేష్, సిసి రవి, ఆశ్విని, ఈసి కల్యాణ్, ఎఫ్‌ఆర్ఓ లక్ష్మీపతి రావు, ఎఫ్ఎస్ఓ ఖాధర్, ప్రేమ్ జ్యోతి, ఎఫ్‌బిఓ శ్రీనివాస్, శ్రీధర్, రాంబాబు, శేఖర్,పిఎస్ శ్వేత,ఎఫ్ఎ కృష్ణ వేణి, మ్యాట్స్, ఎస్‌హెచ్‌జి సభ్యులు పాల్గొన్నారు.

**కోదాడ :** మొక్కలు బతకాలంటే నీరు ఆధారం, అదే విధంగా ప్రజాస్వామ్యం





మనుగడ సాధించాలంటే ఓటు ఆధారం. నీరు, ఓటు వీటి విశిష్టతను తెలియజెప్తూ మునిసిపాలిటీ ఆధ్వర్యంలో 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పల్లె ప్రకృతి వనాలు, పార్కులలో వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎండిపోతున్న మొక్కలకు నీళ్ళు పోస్తున్నట్లు ఆర్డీఓ సూర్యనారాయణ, కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్ తెలిపారు. పలు ప్రాంతాల్లో మొక్కలకు నీళ్ళు పోశారు. డీఈఈ సూర్యనారాయణ, శానిటరీ ఎస్సై యాదగిరి, మేనేజర్ రమేష్, శశికుమార్, శేఖర్, బత్తుల భవాని, వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

**నూతనకల్ :** నీరు పోసి మొక్కలను బతికించండి ఓటు వేసి ప్రజాస్వామ్యం కాపా



డండి అని డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రం లో జిల్లా కలెక్టర్ వెంకట్రావు ఆదేశాలతో ఈ నెల 14 నుంచి 20 వరకు నిర్వహించే మొక్కలను రక్షించే వారోత్సవంలో భాగంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మొక్కలకు నీరు పోసారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇందిర, డీటీ శ్రీధర్‌నాయక్, ఎంపీవో, ఏపీవో, ఈజీఎస్, సెర్ప్ సిబ్బంది, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్: రాబోయే ఎన్నికల్లో మునుగోడు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని చౌటుప్పల్ కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నరసింహగౌడ్ అన్నారు. శనివారం మున్సిపల్ కేద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో సుర్వి నరసింహగౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మునుగోడులో చలమల్ల కృష్ణారెడ్డికి టికెట్



వస్తుందని ఆయన గెలుపు కోసం అందరు కష్టపడి పని చేయాలన్నారు. మున్సిపల్ పరిధిలోని 20 వార్డులలో కృష్ణారెడ్డి ప్రజా చైతన్య యాత్ర ఉంటుందని దానికి సంబంధించిన రూట్ మ్యాప్ తయారు చేసినట్లు, ప్రతి ఒక్కరు ప్రజా చైతన్య యాత్రలో పాల్గొని విజయవంతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి పందుల రాజేష్‌గౌడ్,ఉపాధ్యక్షులు పల్సం శ్రీను, ఎస్.కె. యూసుఫ్, బ్లాక్ ప్రధాన కార్యదర్శి కేతరాజు అచ్చయ్య, రాజీవ్ ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఎం.డి. ఖయ్యూం, ఉదరి నరసింహ, పెద్దగోని రమేష్, వార్డు అధ్యక్షులు దొనకొండ కృష్ణ, సురేష్, నరేందర్, యాదయ్య పాల్గొన్నారు.

## ఎన్నికల ఏర్పాట్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

కలెక్టర్

**నల్లగొండ జిల్లా బ్యూరో :** ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై ఆయా నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్ అన్నారు. శనివారం కలెక్టర్‌కార్యాలయ సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల మేరకు నిర్ణీత సమయం ప్రకారం పూర్తి చేయాలన్నారు. ఎన్నికల నిర్వహనకు కావల్సిన మ్యాన్ పవర్ గుర్తించి పీవో, ఏపీవో, ఓపీవోలకు, ఎన్నికల సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని శిక్షణ నోడల్ అధికారిని ఆదేశించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన సమయంలోగా ప్రతి రోజు నివేదికలు పంపాలని ఆదేశించారు. ఎన్నికల సామాగ్రి పంపిణికి ప్రనాలిక రూపొందించి సరైన సమయంలో వాటిని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పోలింగు కేంద్రాలకు పంపించేలా ప్రనాలిక వేయాలన్నారు. ట్రాన్సుపోర్టు నోడల్ అధికారి ఎన్ని వాహనాలుఅవసరమో ముందే విశ్వేషించాలన్నారు. పోలీస్ నోడల్ అధికారులు శాంతిభద్రతలకు సంబంధించి ప్రతిరోజు నివేదికలు పంపి ఏఏ ప్రాంతాల్లో పోలీసు పోర్సును నియమించాలో ముందే ప్రణాళికసిద్ధం చేయాలన్నారు. అభ్యర్థులు ఖరారు అయిన తర్వాత అభ్యర్థుల ఖర్చుల వివరాలు రిపోర్టును ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి బ్యాలెట్ పేపర్లను బ్యాలెట్ అధికారి చూడాలన్నారు. ఎన్నికల సందర్భంగా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా కంప్లయింట్ రిడ్రెసల్ అధికారి, వెబ్‌కాస్టింగ్, పోలీంగ్ సిబ్బంది సంక్షేమం, పీడబ్లుడీ ఓటర్లు తదితర వివరాలను ఆయా నోడల్ అధికారులు చూడాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు హేమంత్‌కేశవ్‌పాటిల్, జె, శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ హరిసింగ్ పాల్గొన్నారు.



సూర్య



# సీఎం సభ ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ఈ నెల 29న జరిగే సీఎం కేసీఆర్ తుంగతుర్తి సమర శంఖారావం బహిరంగ సభ ఏర్పాట్లను శనివారం ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్, ఎంఎల్‌సి కోటిరెడ్డిలు పరిశీలించారు. కార్యకర్తలకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు త్వరగా పూర్తి చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

# నాగుల వేణు యాదవ్‌కు డాక్టరేట్





భువనగిరి, మేజర్‌న్యూస్ : పోతిరెడ్డి పల్లె గ్రామ వాసి నాగుల వేణు యాదవ్ ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి డాక్టరేట్ పట్టాను పొందారు. "యాదాద్రి భువనగిరి జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థలు మహిళా సాధికారత" అనే అంశంపై ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి పర్యవేక్షణలో పరిశోధన నిర్వహించడం జరిగింది. ఈ పరిశోధనకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టర్ రేటును ప్రధానం చేసింది. ప్రస్తుతం నాగుల వేణు యాదవ్ నాగార్జున ప్రభుత్వ కళాశాల నల్లగొండలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. సందర్భంగా కళాశాల అధ్యాపకులు, మిత్రులు గ్రామ ప్రజలు అభినందించారు.

# తుంగతుర్తి గడ్డ పై గులాబి జెండా ఎగరాలి

## ఎమ్మెల్యే కిషోర్

మోత్కూర్, మేజర్‌న్యూస్ : టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సహకారంతో ప్రజల అండదండతో తుంగతుర్తి గడ్డపై అధిక మెజార్టీతో గులాబి జెండా ఎగురవేసి ముఖ్యమంతికి కానుకగా ఇస్తామని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం బీఆర్ఎస్ మోత్కురు మున్సిపాలిటి, అడ్డగూడూర్ మండలాల బూత్ ఇన్‌చార్జి సన్నాహక సమావేశంలో ఆయన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎం.ఎల్‌సి కోటిరెడ్డితో కలిసి మాట్లాడారు. ఈ నెల 29న తిరుమలగిరిలో సీఎం కేసీఆర్ తుంగతుర్తి సమర శంఖారావం సభను అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. వివిధ పార్టీలకు చెందిన ఎమ్మెల్యే ఆద్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సమావేశంలో పార్టీ ప్రజాప్రతినిదులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# ఇమ్మిడి రాంరెడ్డి పై చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలి

## ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌడె మహేందర్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పిఏసీఎస్ చెర్మెన్, బీఆర్ఎస్ నేత ఇమ్మిడి రాంరెడ్డి పై ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌడె మహేందర్, బీఆర్ఎస్ శ్రేణులు...యాదగిరిగుట్ట మండలం బహుపేట గ్రామంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన బిఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ నేత బీర్ల ఐలయ్య బీఆర్ఎస్ నాయకుల పై కాంగ్రెస్ పార్టీలో కాటబత్తిని ఆంజనేయులు చేరిక సందర్భంలో బీఆర్ఎస్ నేతల పై మాట్లాడిన మాటలను ఖండిస్తున్నామన్నారు. ఆలేరుని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని కాంగ్రెస్ నేత బీర్ల ఐలయ్య విమర్శించడం తగదన్నారు. ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అనేక ఆరోపణలు ఎదురుకుంటున్న బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే సునీత పై అసత్య ఆరోపణలు చేయడం ఎంత వరకు సమంజసమని బీఆర్ఎస్ శ్రేణులు ప్రశ్నించినారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీయాదగిరిగుట్ట మండల బీసీ సెల్ అధ్యక్షుడు కవిడే మహేందర్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అరే శ్రీనివాస్ గౌడ్, బాహుపేట కాలనీ పాల సంఘం చైర్మన్ పెద్దిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షుడు అరే ప్రశాంత్ గౌడ్, బాహుపేట గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు అరే రాజు గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, కాచారం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ జల్లీ నర్సింహులు, సత్తిబాబు, శ్రీశైలం, బీబీనగర్ లక్ష్మణ్, గీసా బాబు, ఎండి ముజీఫ్, పంజాల జనార్ధన్, సురేష్, బోల్లేపల్లీ నాగరాజు, కరుణాకర్, పులపాక ప్రసాద్, విజయ్, మోటే నాగరాజు, కుండే శ్రవణ్, పాండు, గీషా సుధాకర్,సుంచు శంకరయ్య, ఏమ్మా భాస్కర్ మరియు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు


# ఐకెపి సెంటర్లు తెరవకపోవడంతో రైతులు నష్టపోతున్నాం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : పాడిపంట జిల్లా సమాఖ్య అధ్యక్షులు మొలుగు లక్ష్మయ్య మాట్లాడుతూలి యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నందనం గ్రామంలో గత 15 రోజుల నుండి వానకాలం వరి కోతలు స్టార్ట్ అయిన ఇంతవరకు ఐకెపి సెంటర్లు తెరవకపోవడంతో రైతులు కింటాలుకు 1500 నుండి 1600 రూపాయలకు అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం ద్వారా ఇచ్చే కింటలుకు 2220 ప్రభుత్వం ఇస్తే ప్రైవేటు వారికి 1600లకు అమ్ముకుంటున్నారు. ఒక్క క్వింటాలుకు 620 రూపాయలు చొప్పున రైతులు నష్టపోతున్నారు. శనివారం రోజు ఒక గంట వరి కోత మిషన్ కిరాయి 2500 మరియు ఒక గంటకు ట్రాక్టర్ కిరాయి 1000 రూపాయలు నాటు వేసే కూలీలకు 500 చొప్పున ఎకరానికి 5000 మరియు అడుగుమందు 1600, యూరియా ఒక్క బస్తాకి 300 రూపాయలు పురుగుల మందులకు ఎకరానికి 1500 రూపాయలు ఇవన్నీ కలుపుకుంటే రైతులు ఎంత నష్టపోతున్నారో ఒక్కసారి ఈ ప్రభుత్వం తెలుసుకోవాలి. ఆరుగాలం పంట పండించే రైతుకు మొండి చేయి తప్ప ఎలాంటి లాభం రైతులకు లేదు అని ఆయన అన్నారు. అదేవిధంగా ఈ ప్రభుత్వం ముందస్తుగా ఐకెపి సెంటర్లు తెరిస్తే రైతులకు ఇంత నష్టం జరిగేది కాదని వారు అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ఎన్నికల మీద దృష్టి పెట్టినంత రైతుల మీద పెడితే కొంతవరకు అయినా లాభం పొందే వారేమో గత యాసంగి పంట రాళ్ల వానతో నష్టపోయిన రైతులు ఈ వానకాల పంటలో ఐకెపి సెంటర్‌లు లేక నష్టపోతున్నారు కావున రైతుల తరపున నేను డిమాండ్ చేయడం ఏమనదిగా సోమవారం వరకల్లా ఐకెపి సెంటరు తెరిచి రైతులను ఆదుకోవాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను ఐకెపి సెంటర్లు తెరవని ఎడల వచ్చే ఎన్నికల్లో మా రైతుల సత్తా ఏందో ఈ ప్రభుత్వానికి తెలియచేస్తామని రైతుల పక్షాన డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో కడమంచి సాయిలు, ఎంపాలా వీరస్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్‌లో కూడా నిజాయితీ పాలన పొరపాటే

## బెల్టు షాపులు మూత పడక పాయే
## వైన్ షాపులో సిండికేట్ దందా జోరు పెరిగే
## బీరుకు10, క్వార్టర్‌కు 10 చొప్పున అదిక రేట్లు
## మద్యం మత్తులో అబ్కారి అధికారులు
## ఎందుకి నిర్లక్ష్యం
## ఎన్నికల సంఘం దృష్టి ఉండాల్సిందే







కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్రమంతా ఎన్నికల కోడ్ వచ్చింది. అధికారులు ఈ రెండు నెలలైనా నిజాయితీ పాలన అందిస్తారనుకుంటే పప్పులో కాలేసినట్లే. మరి అబ్కారి శాఖలో అయితే దున్నపోతు ఈనింది అంటే ఘాట్లో కట్టేయి అన్న చందంగా ఉందనడంలో అతిశయోక్తి లేదు. ఎన్నిసార్లు వైన్ షాపుల సిండికేట్ దందాపై వార్తలు వచ్చిన ఫిర్యాదు చేసినా పట్టించుకున్న పాపానపోయిన వారు లేరు. కనీసం ఎన్నికల కోడ్ ఉన్న రోజులైనా వారి నిజాయతి పాలన కనిపిస్తుందేమో అని అనుకుంటే అది పొరపాటే. మండల కేంద్రంలో ఏ రోడ్డు, హోటల్, చిన్న కొట్టు, డబ్బా కొట్టుకు వెల్లిన బెల్టు షాపులు బార్ల తీసి ఉంటాయి. సుమారు 130 బెల్టు షాపులు ఉంటాయంటే సిండికేట్ దందాలకు తెరలేపి బెల్టు షాపు వారిని బెదిరించి వరు ప్రత్యేక ముద్ర తయారు చేసుకుని, వారికి వైన్ షాపులలో బీరు, క్వార్టర్లు అమ్మకుండా ప్రత్యేక కౌంటర్ ఏర్పాటుచేసి బీర్‌కు 10, క్వార్టరుకు 10 అధిక ధరలు పెట్టి సిండికేట్ షాపులో అమ్మిన సరుకుకు సిండికేట్ వారు తయారు చేయించిన ముద్రవేసి అక్రమ మార్గన అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్న ఈ విషయం అధికారులకు తెలిసినా తెలియనట్లు నటిస్తు తమ విదులు నిర్లక్ష్యం చేస్తు వైన్ షాపు యజమానుల సిండికేట్‌కు కొమ్ము కాస్తు అబ్కారి అధికారులు తమ విధులు నిర్వహిస్తున్నారని కనీసం ఎన్నికల కోడ్ సమయంలోనైనా నిజాయతీ పాలన అందించి అక్రమార్కుల భరతం పట్టాలని మద్యం ప్రియులు, కొండమల్లేపల్లి వాసులు బహిరంగంగా కోరుతున్నారు. ఇప్పటికైనా అబ్కారి శాఖ అధికారులు ఎన్నికల సమయంలో కల్తీ మద్యంపై కన్నేసి సిండికేట్ దందాను అరికట్టి బెల్టు షాపులు తొలగించి విదులు సక్రమంగా నిర్వహించాలని పలువురు ప్రజలు కోరారు.